31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శుక్రవారం 24 జులై 2026 పేజీలు : 8

## వయోవృద్ధులపై తహసీల్దార్ దౌర్జన్యం

**-కౌన్సిలింగ్ కేంద్రం నుంచి గెంటివేత**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఫిర్యాదు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23** : పిల్లలను కని పెంచి వారు ప్రయోజకులుగా ఎదగాడనికి సర్వ శక్తులు దారబోసిన వృద్ధ తల్లిదండ్రులను పిల్లలే వారిని పోషించక, నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారు. జిల్లా లో వృద్ధాప్యానికి చేరిన వారిని దూరం పెడుతున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.వీరంతా పలు రకాలుగా నిరాధరణకు, శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నారు. ధీంతో జీవన చరమాంఖంలోవారికి సాయం చేయాలని ఆర్డీవో కా ర్యాలయం ఆవరణలో అప్పటి కలెక్టర్ శరత్ ఆదేశాల మేరకు 2016లో -2లో

### సైబర్ నేరాల నియంత్రణకు

## పటిష్ఠ చర్యలు



**-రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23** : సైబర్ నేరాల నియంత్రణకు జిల్లాల్లో మరింత పటిష్టమైన చర్యలు చేపట్టడంతో పాటు, సైబర్ మోసాలకు గురై నగదు కోల్పోయిన బాధితులకు సాధ్యమైనంత త్వరగా డబ్బు తిరిగి అందే లా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ సీవీ ఆనంద్ ఆదేశించారు. గురువారం రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ నేరాల నివారణ, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, బాధి తులకు నగదు రిఫండ్ ప్రక్రియ, కేసుల దర్యాప్తు పురోగతి తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ సైబర్ మోసాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించా లని, గ్రామాలు, పట్టణాలు, విద్యాసం స్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, సాంకేతిక ఆధారా లతో దర్యాప్తును వేగవంతం -2లో

### ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని

## పకడ్బందీగా నిర్వహించాలి

**-కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, ధర్మపురి, జులై 23** : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం ధర్మపురి మున్సిపల్ పరిధిలో 5 వార్డులోని 33 పి. ఎస్ పరిధిలో ఇంటింటా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఎలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఫారాలను కూడా ఈ ఆగష్టు 3వ తేదీలోపు సంబంధిత బీఎల్ ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఎలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ ఓల ద్వారా సమాచారం అందుతో ందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ ఓటరు ఆగష్టు 3వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ కు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ శ్రీనివాస్, బి.ఎల్.వో.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు సత్వర న్యాయం అందేలా

## చర్యలు తీసుకోవాలి

**-విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.**
**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23** : ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం వార్షిక తనిఖీలో భాగంగా పెగడపల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్లను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల -2లో

### ఈర్ష్య, ద్వేషంతో

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విషప్రచారం

**-కరువు పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచి స్తున్నారు.**
**-మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 23:** మాజీ సీఎం కేసిఆర్ పట్ల ఈర్ష్య, ద్వేషంతోనే కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్నారని, కరువు పరిస్థితుల్లో సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచన చేస్తున్నారని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎల్ నినో ప్రభావంతో తల్లడిల్లుతుంటే, ఏవిధంగా అధిగమించాలని ఆలోచించకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచిస్తున్నారని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రాణహిత నది జలాలు కరువు -2లో

## 2లక్షల 50వేల ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, రాయికల్, జూలై 23 :** రాయికల్ మండలం శ్రీరాంనగర్ గ్రామానికి చెందిన కొంపెల్లి జానయ్య తలలో కణతి ఏర్పడి బాధపడుతూ ఉండగా స్థానిక సర్పంచ్ తాళ్లపల్లి రాధిక శ్రీరామ్ గౌడ్ జానయ్య ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కొంపెల్లి జానయ్య చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఎసిని మంజూరు చేయించాను. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జానయ్యకు ఎలసిని అందజేశారు. వైద్య చికిత్స కోసం నిధుల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కు జానయ్య కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో సత్తా చాటాలి

**-జిల్లా అధ్యక్షుడు జడల సురేందర్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23. :** మున్నూరు కాపులు అన్ని రంగాల్లో సత్తా చాటాలి అని పెద్దపెల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు జడల సురేంద్ర అన్నారు. గురువారం రామగిరి మండలం సెంటనరికాలనీ సాయిరాం గార్డెన్ లో మున్నూరుకాపు కుల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరియు 23వ వార్డ్ కౌన్సిలర్ జడల సురేందర్ హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ రాజకీయాల్లో రాణించాలని అన్నారు. మున్నూరు కాపులు సత్తా చాటిన నాడే గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల్ మున్నూరు కాపు సంఘం నాయకులు గుమ్మడి అంజయ్య పటేల్ (రొంపి కుంట) ఆకుల బాపు, కొట్టే భూమయ్య ,గుమ్మడి అంజయ్య, దండే లక్ష్మీనారాయణ చింతపండు మధు,మిట్ట సందీప్ తోట రాజ్ కుమార్ గాదె సదయ్య ,టెక్కం కుమార్,జాబ్ సతీష్ దండే తిరుపతి, బోనాల సత్యం, పొన్నం శ్రీనివాస్, కిషన్ మరియు కుల బాంధవులు హాజరవడం జరిగింది.

## ప్రజలకు సత్వర న్యాయం అందేలా

పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5 విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు. తనిఖీ అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. పచ్చదనం, పరిశుభ్రతపై ప్రతి పోలీస్ సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, మల్యాల సి.ఐ రాజ్ కుమార్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పెగడపల్లి ఎస్సై కిరణ్ కుమార్ కిరణ్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధులపై తహసీల్దార్ దౌర్జన్యం

**మొదటి పేజీ తరువాయి....**
కూలిపోయిన రూం ను కొత్త గా నిర్మించుకొని సేవలు అందిస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ కమిటీ సభ్యులు అయిన రిటైర్డ్ తహసీల్దార్లు హరి అశోక్ కుమార్, పి. హన్మంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జీ. ఆర్. దేశాయ్, రిటైర్డ్ జిల్లా కో ఆపరేటివ్ అధికారి బొల్లం విజయ్, రిటైర్డ్ మార్కెటింగ్ అధికారి గౌరిశెట్టి విశ్వనాతం, రిటైర్డ్ ఆడిట్ అధికారి పబ్బా శివానందం,జిల్లా రిటైర్డ్ నర్సింగ్ సూపరేండెంట్ కరుణ తదితరుల బృందాన్ని జిల్లా లోని భాధిత వృద్ధ తల్లి దండ్రులు ఆశ్రయిస్తున్నారు. వారి కౌన్సిలింగ్ తో పలువురు స్పందిస్తుండగా, వినని వారిపై ఆర్డీవో ల వద్ద వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద కేసులు దాఖలు చేయించి వారికి అండగా ఉంటూ ఆధుకుంటు భోజన సౌకర్యాలు కల్పిస్తున్నారు.ఇంట్లోనుంచి వెళ్ళ గొట్టిన వృద్ధ తల్లిదండ్రులకు జిల్లా కమిటీ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తమ ఇంట్లోనే ఆశ్రయమిచ్చి తమ బృందం తో ఆ కొడుకు ల ఇంటికి వెళ్లి కౌన్సిలింగ్ చేసి తమ తల్లిదండ్రులను చూసుకునేలా చెస్తున్నారు.కాగా ఈ నెల 18 శనివారం జగిత్యాల అర్బన్ తహసీల్దార్ తన సిబ్బంది తో దౌర్జన్యంగా నెట్టి వేస్తు కౌన్సిలింగ్ కేంద్రం నుంచి సీనియర్ సిటిజెన్స్ కమిటీ ప్రతినిధులను ధూషిస్తూ వెళ్లగొట్టి ఆకార్యాలయం పై ఉన్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రం పేరును, వారి అవగాహన బోర్డు లను తీసివేయించి,కలర్ తో కౌన్సిలింగ్ కేంద్రం బోర్డును, అవగాహన ప్లెక్సీ లను చింపి వేయించి బలవంతం గా సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం బోర్డు ను తెలుపు కలర్ తో తుడిచి వేయడం పట్ల జిల్లా లోని వృద్ధుల సంఘాలు తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.బుధవారం ఉదయం ధర్మపురి వెళ్లి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తమ గోడు వినిపించారు. తమను దౌర్జన్యంగా వెళ్లగొట్టిన తహసీల్దార్ పై తగు చర్యలు తీసుకొని తిరిగి మా రూమ్ ను మాకు అప్పగించాలని కోరారు. లేని పక్షం లో నిరాహార దీక్షలు, జాప్యం చేస్తే ఆమరణ దీక్ష లకు సిద్ధంగా ఉన్నామని మంత్రి కి విన్నవించారు.మంత్రి వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి మీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.మేము అప్పటి కలెక్టర్ శరత్ అనుమతి తో ఆర్డీవో కార్యాలయం ఆవరణలో కూలిపోయిన రూమ్ ను ఎమ్మెల్యే ఫండ్ రూ. 3 లక్షలు, తమ సభ్యుల సమిష్టి ఫండ్ మరో 3 లక్షలు ఖర్చు పెట్టు కొని నూతనంగా రూమ్ నిర్మాణం, తధితర సౌకర్యాలు సమకూర్చుకున్నారు.పూర్తి కాగా అప్పటి కలెక్టర్ తో, ఎమ్మెల్యే తో ప్రారంభించిన సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రం లో వృద్ధులకు నిస్వార్థం గా అహర్నిశలు సేవలు అందిస్తున్న మా సీనియర్ సిటిజెన్స్ కమిటీ ప్రతినిధులపై దౌర్జన్యం చేస్తు బయటకు వెళ్ళగొట్టిన తహసీల్దార్ పై మానవ హక్కుల కమిటీకి సై తం ఫిర్యాదు చేయాలని మా మా కమిటీ సభ్యులు నిర్ణయం తీసుకున్నారని, సంబంధించిన ప్రతినిధులు గురువారం కార్యలయం కౌన్సిలింగ్ కేంద్రం ముందు ఆందోళన వ్యక్తం చేశారు.

# దుద్దిల్ల కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది



**చురకలు ప్రతినిధి, కమాన్ పూర్ జూలై 23 :** రామగిరి మండలంలో పూదరి సత్యనారాయణ ఇంటి లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సేగ్గం రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్ మాట్లాడుతూ..పూదరి సత్యనారాయణ మీద చట్టపరమైన కేసు నమోదయింది. ప్రజాస్వామ్యంలో చట్టం ఎవరికి చుట్టం కాదు అందరికీ సమానమే అనే విషయం మీకు తెలియకపోవడం నీ అమాయకత్వానికి నిదర్శనం అన్నారు. పూదరి సత్యనారాయణ పై ఆ కేసు భాగంలో అతనిపై కేసు నమోదు అయింది. సమాజాన్ని ఉద్ధరించినట్టు మీ మాటలు చూస్తుంటే ఏ భాషలో మిమ్మల్ని అనాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. తను చేసినా తప్పుకు చట్టరీత్యా పోలీసులు కేసు నమోదు చేస్తే యాంటీ స్ప్రే బెయిల్ తీసుకొని రావడం జరిగింది. పూదరి సత్యనారాయణ నీకు బినామీ నీవు సంపాదించిన అక్రమ సంపాదనలో భాగస్వాముడు కాబట్టే అతన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు వత్తాసు పలుకుతూ వెనకేసుకోవడం జరుగుతుంది. మీ రాజకీయ భవిష్యత్తు కోసమే దుద్దిల్ల కుటుంబంపై అసత్య ఆరోపణలు నిజ, నిర్ధారణ లేని మాటలు మాట్లాడుతున్నారు తప్పితే ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదన్నారు. నీకు రాజకీయా బిక్ష పెట్టి ఓనమాలు నేర్పింది దిద్దిందే దుద్దిల్ల శ్రీపాద రావు కుటుంబాన్ని విమర్శిస్తున్నావంటే నీకు పుట్ట గతులు ఉండవని తెలిపారు. ఒక్కసారి ఎమ్మెల్యే అయిన కర్మానికి నువ్వు గతాన్ని మర్చిపోయి నీకు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నావ్ అన్నారు. నీ ఆలోచన విధానం చూస్తుంటే నిన్ను ఏ భాషలో తిట్టాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. నువ్వు అధికారంలో ఉన్నప్పుడు పోలీసు వాళ్ళని వాడుకోలేదని అంటున్నావు కదా?2019లో కాటారంలో మంథని మల్లయ్య మీద దాడి చేసింది నిజమా కాదా వారిని చంపడానికి ప్రయత్నించింది నిజమా కాదా అప్పుడు నువ్వు అధికారంలో ఉన్నప్పుడు కొయ్యూరు పోలీస్ స్టేషన్ వాళ్ళు నీకు వత్తాసు పలక లేదా అని అన్నారు.

### సైబర్ నేరాల నియంత్రణకు

# పటిష్ట చర్యలు

**మొదటి పేజీ తరువాయి.....**
చేయాలనీ, బాధితుల నగదును సకాలంలో ఫ్రీజ్ చేసి, తిరిగి ఇప్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే 1930 సైబర్ హెల్ప్ లైన్, జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా అందుతున్న ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసును సమర్థవంతంగా పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్ర ణలో అన్ని జిల్లాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంచడం ద్వారా మోసాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడంలో పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, సైబర్ క్రైమ్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు కృష్ణ మూర్తి, శ్రీనివాస్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈర్ష్య, ద్వేషంతో ....

**మొదటి పేజీ తరువాయి...**
వచ్చినపుడు వినియోగించుకేందుకు కేసిఆర్ దూరదృష్టితో రైతులు ఇబ్బంది పడకుండా మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం చేపట్టారని తెలిపారు. కుంగిన పిల్లర్లు మరమ్మతు చేయించడం ప్రభుత్వ కనీస బాధ్యత అని, రేవంత్ రెడ్డి ఎంతసేపు రాజకీయ కోణంతో కుట్ర పూరితంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ పై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ వద్ద 93.5 మీటర్లు నిల్వ వద్ద నీటిని ఎత్తిపోయవచ్చని సాంకేతిక నిపుణులు, నీటి పారుదల శాఖ ఇంజినీర్లు సైతం సూచించారని తెలిపారు. కేటీఆర్ బాధ్యత గల నాయకుడిగా కన్నెపల్లి పంప్ హౌస్ సందర్శించి, ప్రభుత్వానికి సూచనలు చేస్తే, రేవంత్ రెడ్డి సానుకూలంగా తీసుకోవాల్సింది పోయి, నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. నీట్ పేపర్ లీక్ పై ఉద్యమిస్తున్న వారిపై లాఠీచార్జీకి నిరసనగా కేటీ ఆర్ తన బర్త్ డే సెలబ్రేషన్స్ రద్దు చేసుకొని, ధర్నా చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించి, పంటకు 20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్ రావు, దుర్గయ్య, జున్ను రాజేందర్, శీలం ప్రవీణ్, గాజుల రాజేందర్, వోల్లెం మల్లేశం, శీలం సురేందర్, పుప్పాల అశోక్, రాదకిషన్, నక్క జీవన్, మల్లారెడ్డి, కచ్చు హరీష్, సుధాకర్, గంగారాం, మహిపాల్ పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిలు సకాలంలో చెల్లించాలి

**-వేములకుర్తిలో విద్యుత్ శాఖ స్పెషల్ డ్రైవ్**
**- ఇబ్రహింపట్నం విద్యుత్ శాఖ ఎఇ శ్రీరాముల సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** విద్యుత్ బకాయలు సకాలంలో చెల్లించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎఇ శ్రీరాముల సతిష్ అన్నారు. గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో కమర్షియల్ ఎఇ కోత్తురి శివ కుమార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మండలం లోనివేములకుర్తి, ములరాంపుర్,బర్దిపుర్ గ్రామలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని, అక్రమ విద్యుత్ వినియోగానికి పాల్పడవద్దని ఏఈ సతీష్ సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఉన్న వినియోగదారులు శాఖ అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. వాడుకున్న విద్యుత్‌కు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించి సంస్థకు సహకారించలన్నారు. ఈకార్యక్రమంలో సినియర్ లైన్ ఇన్స్ స్పెక్టర్ నర్సయ్య, లైన్ ఇన్సుపెక్టర్ నల్లల ప్రాంక్లిన్, లైన్ మెన్ కోలిపాక రాజు,ఎఎల్ ఎం చింతకింది రవి,గట్ల శ్రీధర్,చింతకింది రవి,పిట్టెల శ్రీదర్,నునే శ్రీధర్,రాము, తుం రాజు,శరణ్య పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

**-మెట్ పల్లి విధ్యుత్ శాఖ డీఈ మధుసూదన్**




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని మెట్‌పల్లి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ (డీఈ) మధు సూదన్ డిమాండ్ చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గురువారం మెట్‌పల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం ముందు విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ మధుసూదన్ మాట్లాడుతూ,విద్యుత్ రంగం ప్రజలకు అత్యంత కీలకమైన సేవా రంగమని, ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన సమయంలో ప్రైవేటీకరణ చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ఉద్యోగుల భద్రత, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సేవలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. విద్యుత్ సంస్థలను లాభాపేక్షతో కాకుండా ప్రజా సేవా దృక్పథంతోనిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్ ఉద్యోగులు,కార్మికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని ప్రైవేటీకరణ నిర్ణయాలను ప్రభుత్వం పునఃసమీక్షించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జేఏసీ జిల్లా చైర్మన్ అజీజ్, మెట్‌పల్లి డివిజన్ జేఏసీ చైర్మన్ మునుగురి లక్ష్మణ్, సెక్రటరీ హరి ప్రసాద్, జేఏసీ నాయకులు లక్కంపల్లి సురేష్, ఎండి కరీం,శంకరయ్య,రవీందర్, భోయినపల్లి అశోక్, లక్ష్మీ,రాజమ్మ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సర్వరాజ్‌పూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహణ

**-సర్వరాజ్‌పూర్‌లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహణ**



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై, 23 :** కోరుట్ల మండలం సర్వరాజ్‌పూర్ గ్రామంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)లో భాగంగా జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ, కోరుట్ల పశువైద్య కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి. ప్రకాష్,పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వరాజ్‌పూర్ గ్రామాన్ని కోరుట్ల వెటర్నరీ కళాశాల దత్తత తీసుకుంది. శిబిరంలో ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు అందించడంతో పాటు, గేదెలు,గొర్రెలు,మేకల్లో పేడ పరీక్షలు నిర్వహించి నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. డాక్టర్ బి. ప్రకాష్,డాక్టర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ పశువుల్లో వచ్చే వివిధ రకాల వ్యాధులు, పశుపోషణలో పాటించాల్సిన మెలకువలు,వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నత్తి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ భూమేష్, మాదాపూర్ పశు వైద్యాధికారి డాక్టర్ కె. మనీషా పటేల్, డాక్టర్ సి. హెచ్. సంతోష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ ఆర్. శిరీష, డాక్టర్ కె. శ్రీకాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ గోపాలకృష్ణ, డాక్టర్ రమేష్, డాక్టర్ దివ్య, డాక్టర్ చరిత, పశువైద్య సహాయక సిబ్బంది కె. రమేష్, గ్రామస్తులు, పాడి రైతులు పాల్గొన్నారు.

# కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 23 :** జగిత్యాల పట్టణంలోని దరూర్ క్యాంపులో గల ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను గురువారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించి,పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహంలోని విద్యార్థులకు అనుకూలంగా ఉండే విధంగా కిచెన్ షెడ్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా నిర్మించాలని నిర్మాణం పనులలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు విద్యార్థుల కృతజ్ఞతలు



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై 23 :** కోరుట్ల నియోజకవర్గంలోని సమస్త కళాశాలల విద్యార్థిని, విద్యార్థుల తరఫున ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు గురువారం హృదయపూర్వక కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం తన సొంత వ్యయంతో నియోజకవర్గ విద్యార్థులను హైదరాబాద్‌లోని టీ-హబ్ సందర్శించే అవకాశాన్ని కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థులు స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, సాంకేతికత, పారిశ్రామిక అవకాశాలపై ప్రత్యక్ష అవగాహన పొందడంతో పాటు, తమ భవిష్యత్తుకు కొత్త దిశను నిర్దేశించుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా, జీవిత లక్ష్యాలను చేరుకునేందుకు అవసరమైన ప్రేరణ, ఆత్మవిశ్వాసం, మార్గదర్శకత్వం అందిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఎమ్మెల్యే సంజయ్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. మీ నాయకత్వంలో కోరుట్ల నియోజకవర్గ యువత మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో కొనసాగాలని కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గంలోని సమస్త కళాశాలల విద్యార్థిని, విద్యార్థుల తరఫున పోతని ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 23 :** కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెట్టుపల్లి హరేందర్ తీవ్ర అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం కొడిమ్యాల మండల బిఆర్ఎస్ నాయకులు రూ.52000 జమ చేసి భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ 50వ జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా హరేందర్ కు వైద్య ఖర్చుల నిమిత్తం నగదును హరేందర్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పునుగొటి కృష్ణారావు, పులి వెంకటేష్ గౌడ్, పోలు రాజేందర్, ఆకునూరి మల్లయ్య, ఎంప్రీ కాయల శ్రీనివాస్, కోలకాని సత్యం, శంకర్ నాయక్, బల్కం మల్లేశం యాదవ్, గంగుల మల్లేశం యాదవ్, శేఖర్, బసనవేని మహేష్, ధర్మపురి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి



**చురకలు విలేకరి, ధర్మపురి,జూలై 23 :** ధర్మపురి రైతు వేదికలో గురువారం ధర్మపురి డివిజన్‌లోని అందరూ మండల వ్యవసాయాధికారులు, విస్తరణవాధికారులతో ఎల్నినో ప్రభావం మరియు ఆరుతడి పంటల ప్రణాళిక గురించి జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల ఈ వానకాలం సీజన్ లో వర్షాభావ పరిస్థితులు ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలైన కంది, మొక్కజొన్న, పెసర, మినుము, జొన్న, వేరుశెనగ వంటి ఆరుతడి పంటలు సాగు చేసేలా రైతులను చైతన్యపరచాలని తెలిపారు. అదే విధంగా రైతులకు కావలసిన విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆత్మ డిపిడి జాన్ సుధాకర్, ధర్మపురి ఏడిఏ రాంచందర్, మండల వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# రైతు, యువత కథతో ఫ్యామిలీ ఎంటర్టైనర్

**-జగిత్యాల నేపథ్యంలో రూపొందిన 'హే చికితా' - నేటి నుండి ప్రేక్షకుల ముందుకు**

**-చిన్న సినిమా.. పెద్ద కథ - 'హే చికితా' రిలీజ్**




**జగిత్యాల ప్రతినిధి, జూలై 23 :** రైతుల జీవితం,యువత కలలు,లవ్, ఫ్యామిలీ బంధాలను గుండెలకు హత్తుకునేలా చెప్పిన గ్రామీణ నేపథ్య చిత్రం 'హే చికితా' నేడు ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. జగిత్యాల జిల్లాలోని అందమైన లొకేషన్లలో సుమారు నెల రోజుల పాటు సింగిల్ షెడ్యూల్ లోనే చిత్రీకరణ పూర్తి చేసిన ఈ చిత్రాన్ని సుందరకాండ మోషన్ పిక్చర్స్,అమరావతి మూవీ మేకర్స్ పథాకంపై ధన్ రాజ్ లెక్కల దర్శకత్వం లో ఎం.ఎస్.ఆర్.ఎం బ్యానర్ పై నిర్మాతలు అశోక్ ఆర్ఎన్ఎస్, గరుడవేగా అంజిలు హే చికీతా చిత్రాన్ని నిర్మించారు.గ్రామీణ ప్రాంతాల అసలైన అందాలను, మనుషుల మధ్య ఉండే సహజమైన బంధాలను ఈ సినిమాలో చూపించామని చిత్ర యూనిట్ చెబుతోంది.గురువారం జగిత్యాలలో జరిగిన ఒక కార్యక్రమంలో దర్శకుడు ధన్‌రాజ్ లెక్కల మాట్లాడుతూ , "ఇది కేవలం ఎంటర్టైనర్ మాత్రమే కాదు.రైతుల కష్టం,యువత ఆలోచనలు, ఒక ఫ్యామిలీలో ఉండే ప్రేమ, బాధలు, సంతోషాలుఅన్నీ కలిపిన కథ ఇదన్నారు .ప్రతి ఒక్కరూ తమ కుటుంబంతో కూర్చుని చూడదగ్గ సినిమా ఇది" అని అన్నారు. తెలంగాణ యాస,భాష, సంస్కృతి ఉట్టిపడేలా అలాగే తెలంగాణ మట్టివాసన ఇందులో చూపించమన్నారు .నిర్మాతలు అశోక్ ఆర్ ఎన్ ఎస్, గరుడవేగా అంజి, సహకారం, మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్ చక్కటి సంగీతాన్ని అందించారాని, వీరందరు చక్కటి సహకారం అందించడంతోనే ఇంత తక్కువ సమయంలో సినిమాను పూర్తి చేయగలిగామని ఆయన తెలిపారు.ఈ చిత్రానికి సంగీతం, పాటలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి. పల్లెటూరి వాసన ఉట్టిపడే పాటలు యువతను, ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకుంటా యని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ చిత్రంలో అభినవ్ మణికంఠ, దివిజా ప్రభాకర్, తన్మయి ప్రధాన పాత్రల్లో నటించారు. వీరితో పాటు అంజి మామ, జబర్దస్త్ అజయ్, సాయి, పోలీస్ మల్లయ్య, శ్రీను, సంధ్యారాణి, లెక్కల నారాయణ్ మరియు ఇతర నటీనటుల నటన సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. అందరూ తమ పాత్రలకు న్యాయం చేశారని దర్శకుడు అభినందించారు.అన్ని వర్గాల ప్రేక్షకుల ను అలరించేలా తీసిన ఈ చిత్రాన్ని థియేటర్లలో వచ్చి ఆదరించాలని డైరెక్టర్ ధన్ రాజ్ లెక్కల కోరారు.

# భూ సర్వేకు రైతులు సహకరించాలి

**-ఇబ్రహింపట్నం తహశీల్దార్ వరప్రసాద్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూలై (23) :** ప్రభుత్వం చేపడుతున్న భూ సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తి స్థాయిలో సహకరించాలని జగిత్యాల ఇబ్రహింపట్నం మండల తహశీల్దార్ వరప్రసాద్ అన్నారు. గురువారం మండలం లోని ఫకిర్ కోండాపుర్ గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడు తూ భూములకు సంబంధించిన రికార్డులను కచ్చితంగా నమోదు చేయడం, భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చేయడం, రైతుల భూ హక్కులను పరిరక్షించడం లక్ష్యంగా ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సర్వే ప్రక్రియలో రైతులు తమ భూముల హద్దులను చూపిస్తూ అవసరమైన పత్రాలను అధికారులకు అందజే యాలని సూచించారు. భూ రికార్డుల ఖచ్చితత్వం కోసం రైతుల సహకారం ఎంతో అవసరమన్నారు.సర్వే సమయం లో రైతులు స్వయంగా హాజరై తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని,ఏవైనా అభ్యంతరాలు లేదా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.భూముల రికార్డుల పారదర్శకత, రైతుల హక్కుల రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగాచేపట్టిందన్నారు.ఈకార్య క్రమంలో సర్పంచ్ తోట రమేష్, ఆర్ ఐ రమేష్,నాయకులు గుంటి దెవయ్య, సింగని మారుతి, జిపిఓ శ్రీనాథ్, సర్వే రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ్ గదులు ఇవ్వవద్దు

**-సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి**

**-జగిత్యాల పట్టణ ఇన్స్ పెక్టర్ పి.కరుణాకర్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 23 :** అనుమానాస్పద వ్యక్తులకు లాడ్జ గదులు ఇవ్వవద్దని, సీసీ కెమెరాల ఏర్పాటు, భద్రతా ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు జగిత్యాల పట్టణ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని లాడ్జను టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లాడ్జ నిర్వాహకులకు భద్రతా నిబంధనలు, పాటించాల్సిన మార్గదర్శకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ లాడ్జలో బసకు వచ్చే ప్రతి వ్యక్తి నుంచి తప్పనిసరిగా ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, పాస్పోర్ట్ వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలను పరిశీలించి, వాటి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసిన తర్వాతే గదులు కేటాయించాలని సూచించారు. గుర్తింపు వివరాలు లేని వ్యక్తులు, అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు లేదా అనుమానాస్పద ప్రవర్తన కలిగిన వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ గదులు ఇవ్వవద్దని ఆదేశించారు. అలాంటి వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. లాడ్జ్ ప్రాంగణంలోని ప్రవేశ ద్వారాలు, రిసెప్షన్, పార్కింగ్ ప్రదేశాలు, కారిడార్లు వంటి కీలక ప్రాంతాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూడాలని తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజ్ను నిర్దేశిత కాలం పాటు భద్రపరచాలని, అవసరమైనప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. లాడ్జిలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల వినియోగం, వ్యభిచారం లేదా ఇతర నేర కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జగిత్యాల పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో లాడ్జ నిర్వాహకులు కూడా పోలీసులకు సహకరించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టౌన్ సీఐ కరుణాకర్ కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ సుప్రియ, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అధిక వడ్డీ పడకుండ చూసుకోవాలి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (23) :** ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా 31-03-2026 వరకు పంట రుణాలు తీసుకున్న రైతులు తప్పనిసరిగా రుణాలను రెన్యూవల్ చేసుకోవాలని అధికారులు సూచించారు.గురువారం విండోల పరిదిలో నిర్దేశిత గడువులోపు రుణాలను రెన్యూవల్ చేసుకున్న రైతులకు కేవలం 7 శాతం వడ్డీ మాత్రమే వర్తిస్తుంది. అయితే రెన్యూవల్ చేయించుకోని రైతులకు 13.75 శాతం అధిక వడ్డీ చెల్లించాల్సి వస్తుందని తెలిపారు.రుణాలపై అదనపు వడ్డీ భారం పడకుండా ఉండేందుకు రైతులు తమకు సంబంధించిన సహకార సంఘాలను సంప్రదించి వెంటనే రెన్యూవల్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని,అలాగే, ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీలు మరియు ఇతర ప్రయోజనాలు పొందాలంటే రుణాల రెన్యూవల్ తప్పనిసరి అని,సంబంధిత గ్రామాల రైతులు తమ రుణ పత్రాలు, అవసరమైన ధ్రువపత్రాలతో సహకార సంఘ కార్యాలయాన్ని సంప్రదించి రెన్యూవల్ చేయించుకోవాలని సహకార సంఘ సిబ్బంది రైతులకు విజ్ఞప్తి చేశారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన



**చురకలు విలేకరి, కొడిమ్యాల,జూలై 23 :** కొడిమ్యాల మండలం తిప్పయిపల్లి గ్రామపంచాయతీలో రైతులకు ఎల్ నినో ప్రభావంపై మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు తగ్గాయని, బోర్లలో నీటి మట్టాలు తగ్గుతున్నాయని తెలిపారు. చెరువులు పూర్తిస్థాయిలో నిండే పరిస్థితి కనిపించడం లేదని, అందువల్ల రైతులు మొత్తం విస్తీర్ణంలో వరి సాగు చేయకుండా, కొంత భాగంలో ప్రత్యామ్నాయ పంటలను సాగు × చేయాలన్నారు.తక్కువ నీటితో సాగు చేయగల పంటలు అయినటువంటి పెసలు,మినుములు,కంది, అనుములు,మరియు కూరగాయలు సాగు చేపట్టాలని తెలిపారు.ఉద్యాన విస్తరణ అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పామ్‌పంట గురించి కూరగాయలు సాగు గురించి రైతులకు వివరించారు. రాబోయే రోజుల్లో బోర్లు, చెరువుల ద్వారా నీటి లభ్యత మరింత తగ్గే అవకాశం ఉన్నందున,నీటిని ఆదా చేస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని రైతులను కోరారు. ఫారం పాండ్స్( వ్యవసాయ క్షేత్రంలో నీటి కుంటలు),బోర్ వెల్ రీఛార్జ్ వర్క్స్ పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు వ్యవసాయ పొలం లో పామ్ పాండ్స్ నిర్మించుకోవాలని, బోర్ వెల్ రీఛార్జ్ వర్క్స్ నీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రాజేష్,వర్క్ ఇన్స్పెక్టర్ గంగాధర్, ఏఈఓ శ్రీలత, లోహియా కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ నియమాలు పాటించాలి

**-జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష**



**చురకలు విలేకరి, ధర్మపురి,జూలై 23 :** ధర్మపురి పట్టణంలోని పలు హోటళ్లలో,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, ప్రభుత్వం సూచించిన ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష తెలిపారు. గురువారం ధర్మపురి పట్టణంలోని పలు హోటళ్లలో, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, అంగన్వాడి × సెంటర్లలో ఆమె తనిఖీ చేశారు. రెగ్యులర్ తనిఖీల్లో భాగంగా ధర్మపురి పట్టణంలో తనిఖీలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. హోటల్ యజమానులు వినియోగదారులకు పరిశుభ్రమైన ఆహారం తినుబండారాలను అందించాలని పేర్కొన్నారు.

# బొంతుపల్లిలో బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్

**-రైతులకు కల్వర్టు ఎంతో ఉపయోగపడుతుంది**



**చురకలు విలేఖరి వీణవంక జూలై 23 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఉచిత బస్ సౌకర్యాన్ని కల్పించామని,మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజక వర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గురువారం జమ్మికుంట నుండి గద్ధపాక వరకు నడిచే బస్‌సర్వీసును బొంతుపల్లి గ్రామంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం మహిళలతో కలిసి టికెట్ తీసుకొని బస్ లో ప్రయాణించారు. అంతకుముందు ఇదే గ్రామంలో 8 లక్షల ఎస్డియఫ్ నిధులతో నిర్మించిన కల్వర్టును ప్రణవ్ ప్రారంభించారు.ఈ కల్వర్టు ద్వారా సుమారు 60 ఎకరాల పై చిలుకు రైతులకు ఇది ఉపయోగపడుతుందని, ఈ విషయంపై హుజురాబాద్ ఇంచార్జి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మంజూరు చేపించిన ప్రణవ్‌కు గ్రామస్థులు,రైతులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సర్పంచ్ బావు సంపత్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,గంగాడి తిరుపతిరెడ్డి,సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్, సర్పంచులు సరోజన మధుకర్ రెడ్డి,అందే శ్రీమతి కుమార్ ,జడల శ్రీకాంత్,మాజీ సర్పంచులు ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య , మధుకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి ,సునీల్, సతీష్ ,రషీద్ పాషా,కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల సత్యనారాయణ కంకణాల జగదీశ్వర్ రెడ్డి జైపాల్ రెడ్డి ,కోమల్ రెడ్డి ,సంపత్, జితేందర్ రెడ్డి ,రత్నాకర్ రెడ్డి , గ్రామస్తులు జితేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రగతిలో కేటీఆర్ ముద్ర

**-బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. రాకేష్**

**-ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు**

**-నేటి ఇందిరా పార్క్ ధర్నాకు తరలిరండి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 23 :** తెలంగాణ రాష్ట్ర సాధన, రాష్ట్ర భవిష్యత్తును టెక్నికల్, పారిశ్రామిక రంగాలలో అగ్రగామిగా నిలపడంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ముద్ర ఉందని టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చిరుమిల్ల రాకేష్ కుమార్ కొనియాడారు. కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించాయి. రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ ఈనెల24న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద నీట్ వ్యతిరేక ఉద్యమంలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా తలపెట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్దపల్లి నుంచి బీఆర్ఎస్ శ్రేణులు,విద్యార్థి విభాగం,యువత పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నీట్ పేపర్ లీకేజీకి కారణమైన బీజేపీ రాష్ట్రంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుల వద్ద దిష్టిబొమ్మలు దహనం చేయడం, నిరసనలు తెలపడం విడ్డూరమన్నారు. గ్రూప్-1 ఇంటర్వ్యూలకు పిలిచిన 3,200 మందికి పైగా అభ్యర్థుల వివరాలు ఇప్పటివరకు వెల్లడించక పోవడం, నీట్ పీజీ పరీక్షలో జీరో మార్కులు వచ్చిన వారికి కూడా వాలిడిటీ ఇస్తూ సీట్లు కేటాయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్, మాజీ కౌన్సిలర్లు బిక్షపతి, స్వామి, ఉపసర్పంచ్ మేకల కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, బింగి రాజు, మేడుదుల రాజ్ కుమార్, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, పెంచాల శ్రీకాంత్, శ్రీకాంత్, కంచి నాగరాజ్, దాసరి సతీష్, ఇరుగురాల స్వామి దాస్, సాయి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కమిషనరేట్‌ను సందర్శించిన

# జోన్-3 డిఐజి సన్‌ప్రీత్ సింగ్

**-భగత్ నగర్ డెకాయిటి ఘటనపై ఆరా**

**-నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశం**

**-సైబర్ నేరాలపై డిజిపి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిఐజి, సీపీ**



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్,జూలై 23 :** మల్టీ జోన్-2 (జోన్-3) డిఐజి సన్‌ప్రీత్ సింగ్, ఐపిఎస్ గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనరేట్‌కు విచ్చేసిన డిఐజికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం,పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు.సందర్శనలో భాగంగా,ఇటీవల కరీంనగర్‌లోని భగత్ నగర్‌లో మంగళవారం రాత్రి ఒక ఇంటిలో జరిగిన డెకాయిటి (దోపిడీ) ఘటనపై డిఐజి తీవ్రంగా స్పందించారు. ఈ కేసు పురోగతికి సంబంధించి సీపీ గౌష్ ఆలంను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దోపిడీకి పాల్పడిన నిందితులను ఎంతటి వారైనా వదలకుండా, త్వరలోనే పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. నిందితులను తక్షణమే కోర్టులో ప్రవేశపెట్టి, వారికి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా బలమైన ఆధారాలతో కేసు నమోదు చేయాలని స్పష్టం చేశారు.అనంతరం, తెలంగాణ రాష్ట్ర డీజీపీ సైబర్ నేరాల నియంత్రణ మరియు నివారణపై నిర్వహించిన ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ గౌష్ ఆలంతో కలిసి డిఐజి సన్‌ప్రీత్ సింగ్ కమీషనరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో పాల్గొన్నారు.సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాలని,బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించారు.వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం,డిఐజి తన కార్యాలయానికి చేరుకుని వివిధ సెక్షన్లలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను, కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డిఐజి కార్యాలయ సూపరింటెండెంట్ కౌసల్య, సీసీ వేణులతో పాటు ఇతర పోలీస్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలపై నిరసనగా నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దగ్ధం



**చురకలు విలేఖరి,వీణవంక, జూలై 23 :** విద్యారంగానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో పాటు కేంద్ర మంత్రుల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడ్డం లక్ష్మీనారాయణ చిత్రపటానికి సీనియర్ జర్నలిస్టుల ఘన నివాళి




**చురకలు ప్రతినిధి, వరంగల్ జూలై 23 :** వరంగల్ వాయిస్ ఈవెనింగ్ డిజిటల్ పేపర్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి సోదరుడు, దివంగత గడ్డం లక్ష్మీనారాయణ దశదినకర్మ వేడుకల్లో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రభ ప్రతినిధి మెండు రవీందర్, అక్షర దర్బార్ ఎడిటర్ వేముల రాజేశ్వర్ రావు, ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, మన తెలంగాణ ప్రతినిధి వల్లాల వెంకటరమణ, విశ్రాంత ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొని గడ్డం లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లక్ష్మీనారాయణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,పలువురు ప్రముఖులు, మిత్రులు పాల్గొన్నారు.

# వంశీ కుటుంబ సభ్యులకు పరామర్శ

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూలై 23 :** ప్రధాని మోదీ తన చావుకు కారణం అని పేర్కొంటూ సూసైడ్ లెటర్ వ్రాసి పెట్టి ఉరిపోసుకొని బలవన్మరణం చెందిన గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల వంశీ కుటుంబ సభ్యులను బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు.గొల్లపల్లి లో మృతుని ఇంటికి వెళ్ళిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు యువకుడి ఆత్మహత్య పై తల్లి దండ్రులను ,బంధువులను ఆరా తీశారు.యువకుడు వంశీ మృతిపై విచారం వ్యక్తం చేశారు.తోట ఆగయ్య వెంట గ్రామసర్పంచ్ కొండ రమేష్ గౌడ్ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నీట్ విద్యార్థులపై లాఠీ ఛార్జీ చేయడం అమానుషం

**-రాహుల్ గాంధీ అరెస్ట్ అక్రమం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 23 :** డిల్లీలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న నీట్ విద్యార్థులపై లాఠీ ఛార్జీ చేయడం అమానుషం అని ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిది రాజేందర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో గురువారం నీట్ విద్యార్థులపై లాఠీచార్జి,రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాట్టి నరసయ్య,షేక్ సాహెబ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దత్తాత్రేయ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ మర్రి శ్రీనివాస్ రెడ్డి గుండాడి రాంరెడ్డి బండారి బాల్రెడ్డిలు,మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నీట్ విద్యార్థుల ప్రాణాలతో చలగాటమాడుతుందని అన్నారు. 25 లక్షల మంది నీట్ విద్యార్థులు పరీక్ష రాస్తే పేపర్ లీక్ చేసి రెండవసారి నిర్వహించడం జరిగిందన్నారు. నీట్ పరీక్ష కేవలం 20 లక్షల మంది విద్యార్థులు మాత్రమే పరీక్ష రాశారన్నారు. విద్యార్థుల్లో 20 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, విద్యార్థుల మరణాల పాపాలు ఎవరికి తగులుతాయని ప్రశ్నించారు. విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని భర్త రఫ్ చేయాలని ఎఐసిసి నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేసిన న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం, నాయకులు సద్ది లక్ష్మారెడ్డి,గంట బుచ్చగౌడ్, నంది కిషన్,సిరిపురం మహేందర్ అనవేని రవి, తిరుపతి గౌడ్ వివిధ గ్రామాల సర్పంచులు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీ ఏసిటిఓ పోస్టులలో సీనియర్ అసిస్టెంట్లకు

# ఏసిటి ఓ ప్రమోషన్లు భర్తీ చేయండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, జులై, 23 :** రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో డిఆర్ ఏసిటిఓ ఖాళీపోస్టులలో వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ప్రమోట్ సీనియర్ అసిస్టెంట్లకు ఏ సి టి ఓ ప్రమోషన్లు ఇవ్వాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ తెలంగాణసర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పన్నులశాఖ ఉద్యోగుల సమావేశంలో మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో డిఆర్ ఏ సి టి ఓ కాళీ పోస్టులను ఇదే డిపార్ట్మెంట్లో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోటి ఉద్యోగులకు ఏ సి టి ఓ కాళీ పోస్టులలో వెంటనే ప్రమోషన్ ఇవ్వాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు లకు సంఘం పక్షాన సంఘం పక్షాన రిప్రెజెంటేషన్ పంపించడం జరిగింది ఇదే వాణిజ్య పన్నుల శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా ఒకటే ప్రాంతం లో దాదాపు 8సంవత్సరాల నుండి పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు చేపట్టాలని కోరడం జరిగింది .ప్రభుత్వ ఖజానాకు ఎంతో రెవిన్యూ తెచ్చి పెడుతున్న లాంటి వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన ఉద్యోగులకు ప్రభుత్వ స్థలాలలో పర్మనెంట్ భవనాలు నిర్మాణం చేపట్టి నట్టయితే చాలా బాగుంటుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు ఉత్తర తెలంగాణలో కూడా కొన్ని సిటిఓ కార్యాలయాలు మరియు ఖమ్మంలో జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ అధికారి పోస్టును వెంటనే మంజూరు చేయాలి కాళేశ్వరం జోన్‌కు సంబంధించిన సిటిఓ కార్యాలయాలు ఇతర జాయింట్ కమిషనర్ పరిధిలో కొనసాగుతున్నాయి కనుక కాళేశ్వరం జోన్ కు సంబంధించిన జాయింట్ కమిషనర్ వాణిజ్య పనుల శాఖ కార్యాలయం రామగుండంలో స్థాపించినట్లయితే చాలా బాగుంటుంది అక్కడ కూడా ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావడానికి కూడా చాలా అవకాశం ఉంటుందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వవలసిన పి ఆర్ సి వెంటనే అమలు చేయాలి అలాగే పెండింగ్లో ఉన్న ఐదు డి ఎ లు ఇవ్వాలి సిపిఎస్ కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలి 2004 కంటే ముందు ఉన్న పాత పెన్షన్ విధానాన్ని వెంటనే రాష్ట్రంలో అమలుపరచాలి ఉద్యోగులు పెట్టుకున్నా జిపిఎఫ్ కు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేసింది ప్రతి ఉద్యోగి పెట్టుకున్నా జిపిఎఫ్ బిల్లులను అన్నిటిని వెంటనే మంజూరు చేయాలి హెల్త్ కార్డులను త్వరగా ఉద్యోగులకు అందేలా తగు చర్యలు వెంటనే తీసుకోవాలని జీవో నెంబర్ 317 బాధితులను పోరాట నిచ్చే జీవో 190 డిప్యూటేషన్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వానికి మహమ్మద్ విజ్ఞప్తి చేశారు. 2024 నుంచి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు సంబంధించిన పెన్షనరి బెనిఫిట్స్ ఏక మొత్తంలో చెల్లించకపోవడంతో చాలామంది పెన్షనర్ లు చనిపోయినారని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండి బిక్షపతి కరీంనగర్ ఉమ్మడి జిల్లాల తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ సలావుద్దీన్ జనరల్ సెక్రటరీ విష్ణువర్ధన్ ఉద్యోగ సంఘం నాయకులు హరిచరణ్ జగన్మోహన్ రెడ్డి శ్రీకాంత్ ఈశ్వర్ సాగర్ శివరామకృష్ణ అనూష నాగరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వరాజ్‌పూర్‌లో మహిళా సంఘ భవనానికి భూమిపూజ

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై, 23 :** కోరుట్ల మండలం సర్వరాజ్‌పూర్ గ్రామంలో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మహిళా సంఘ భవనానికి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించే లక్ష్యంతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, దారిశెట్టి రాజేష్, గ్రామ సర్పంచ్ నత్తి రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ బండారి భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బొప్పాపూర్‌లో మొక్కలు నాటిన సర్పంచ్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 23 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్‌లో హరితహారంలో భాగంగా వేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి ఉపసర్పంచ్ వెంకట్ రెడ్డి లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు ముత్యాల చెంద్ర రెడ్డి ,చల్ల పద్మా రెడ్డి, రజిత,దేవవ్వ,మంగ,గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, అంగన్వాడీ టీచర్లు ఎం.పద్మ హంస,వసంతతో పాటు ల్యాగల సతీష్ రెడ్డి,శ్రీ బాబు ,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలవన్మరణానికి పాల్పడ్డ వంశీ కుటుంబాన్ని ఆదుకుంటాం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 23 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన యువకుడు పిట్లవంశీ ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనతో ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య అన్నారు. గొల్లపల్లిలో వంశీ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు పరిశీలించి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన పిట్ల వంశీ పెయింటింగ్ పనిచేసుకుంటూ జీవితాన్ని గడుపుతున్నాడని,జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్,మర్రి శ్రీనివాసరెడ్డి,బండారి బాల్ రెడ్డి గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి బోనాల సమర్పణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూలై,23 :** కోరుట్ల పట్టణంలోని రామ్‌నగర్‌లో గురువారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ ముద్దుబిడ్డలైన గంగపుత్రులు, మాతృమూర్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరపోచవ్వ, ఐదు జతల పోచవ్వ, మహాలక్ష్మి పోచమ్మ తల్లులకు ఘనంగా బోనాలు సమర్పించారు. సంప్రదాయ పద్ధతిలో నిర్వహించిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్, జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేశ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు మాడవేణి సురేష్, గడ్డం అశోక్, తోకల శ్రీనివాస్, దువ్వక లింగయ్య, ధోప్పల రాజం, దేశవేని ప్రశాంత్, దేశవేని రాజు, దేశవేని శ్రీకాంత్, బీజేపీ కోరుట్ల పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు మాడవేణి స్వప్న, గడ్డం ఆశమ్మ, దేశవేని కవిత, లత, లీలారాణి, ప్రసాద, వీణ, కళ, రాజేశ్వరి, లక్ష్మి, లతతో పాటు సంఘ సభ్యులు, మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

### -జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్.లత



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, జూలై 23 :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరుకు అవకాశం కల్పించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అధికారులను ఆదేశించారు. గురువారం కోరుట్ల పట్టణం 165వ పోలింగ్ బూత్, 15వార్డులో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో నరసింహ రావు, తహసీల్దార్, సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు

### -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 23 :** ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రం చేస్తున్న అణిచివేత దాష్టీకాన్ని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ తీవ్రంగా ఖండించారు. గురువారం వసంత సురేష్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ వంటి అత్యంత తీవ్రమైన అంశంపై దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన బాధ్యతను పూర్తిగా విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యను నిజాయితీగా పరిష్కరించాలని కోరడం కంటే రాజకీయలబ్ధి కోసం ఉపయోగించుకోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థులకు అండగా నిలవాల్సిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ లబ్ధి కోసం పోటీ పడుతున్నాయని ఖండించారు. నీట్ పేపర్ లీకేజ్కు పూర్తి బాధ్యత ఎవరిదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఎందుకు ఆటలాడుతున్నారని ప్రశ్నించారు. 17 మంది విద్యార్థుల మరణాలకు నైతిక బాధ్యత ఎవరు వహిస్తారని, కష్టపడి చదివే విద్యార్థులను పక్కన పెట్టి లీకేజీ మాఫియాను ప్రోత్సహించడం దేశ భవిష్యత్తుకు ప్రమాదమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ డ్రామాలు ఆడుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించే చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనపై సమగ్ర, పారదర్శక దర్యాప్తు జరిపి కుట్రలో ఉన్న వారెవరైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు వొళ్ళేం మల్లేశం, నాయకులు కచ్చు హరీష్, జంగిలి అనిల్, తాడేపు మహేష్, ఆరుముల్ల మానస, శివకుమార్, భాగ్య, జమున, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### -మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 23 :** ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో భాగంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని జగిత్యాల మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పిలుపునిచ్చారు. గురువారం జగిత్యాల పట్టణంలోని 37, 38 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే క్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును కాపాడుకునేలా ఎస్ఐఆర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని విజయవంతం! చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యక్షుడు వోళ్లేం మల్లేశం, నాయకులు కచ్చు హరీశ్, జంగిలి అనిల్, తాడేపు మహేశ్,, ఆరుముల్ల మానస, శివకుమార్, భాగ్య, జమున తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన బీజేపీ నాయకుడు శ్రీకాంత్



**చురకలు ప్రతినిధి,మెట్పల్లి,జులై 23 :** స్థానిక శ్రీనివాస మల్టీ స్పెషలిటీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వర్షకొండ గ్రామానికి చెందిన మల్లు అనే మహిళకు అత్యవసరంగా "ఓ"పాజిటివ్ రక్తం అవసరమైంది. ఈ విషయంపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు ధోనీకెల నవీన్ కు తెలియగానే స్పందించి, వెంటనే పట్టణ ప్రధాన కార్యదర్శి,సామాజిక సేవకుడు కలికోట శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే శ్రీకాంత్ బ్లడ్ బ్యాంక్కు చేరుకుని రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందించి ప్రాణదాతగా నిలిచిన శ్రీకాంత్ను ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రవి,బీజేపీ నాయకులు,బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్ తో పాటు బాధితురాలి కుటుంబ సభ్యులు అభినందించారు.

# ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### -మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 23 :** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో గురువారం ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని విజయవంతంగా అమలు చేయడంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. దశాబ్దాల పాటు సంస్థ అభివృద్ధికి సేవలందించిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం పొందాల్సిన పీఆర్సీ,డీఏ,పెన్షన్ తదితర ప్రయోజనాలు అందకపోవడం విచారకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే బిల్లుకు శాసనసభ, శాసన మండలి ఆమోదం లభించడంతో పాటు గవర్నర్ కూడా ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. అయితే ఎన్నికలకారణంగా అపాయిం టెడ్ డే ప్రకటించలేక పోయారని చెప్పారు. ఆ రోజు ప్రకటించి ఉంటే ఉద్యోగులు,విశ్రాంత ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు,పెన్షన్,ఇతర సేవా ప్రయోజనాలు లభించేవని అన్నారు. ఇటీవల ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె చేపట్టగా త్వరలో అపాయింటెడ్ డే ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి సమ్మెను విరమింపజేసిందని, ఇప్పుడు మాత్రం యూనియన్ ఎన్నికల తర్వాతే అపాయింటెడ్ డే ప్రకటిస్తామని చెప్పడం సరైన విధానం కాదని విమర్శించారు. విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది వృద్ధులేనని, వారికి తగిన పెన్షన్, ఉచిత వైద్య సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే అపాయింటెడ్ డే ప్రకటించి ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఆగస్టు 4న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, తాను కూడా పాల్గొనేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు

# నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలి

### -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, ధర్మపురి, జూలై 23 :** ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం ధర్మపురి నియోజకవర్గంలోని నేరెళ్ల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, భవనాల రూపకల్పన, తరగతి గదులు, వసతి గృహాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యతో పాటు అత్యుత్తమ వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి పనిని అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనుల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధం, వంటి అంశాలను ప్లాన్ మ్యాప్ లో కలెక్టర్ పరిశీలించి, పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదే శించారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్ శ్రీనివాస్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

